**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.10.2018.**

# <u>వినాయక ఉత్సవాలలో రికార్డింగ్ డ్యాన్స్ చేసిన కేసులో 12 మంది నిందితులకు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్‌లో**నమోదైన క్రైం నెం.500/2018 సెక్షన్ 290, 294, 341 రెడ్ విత్ 34 ఐ.పి.సి అండ్ సెక్షన్ 32 పోలీస్ యాక్ట్** కేసులో నిందితులైన విజయవాడ, నున్నకు చెందిన 1) దాసరి గోపి, 2) చింతల దుర్గాప్రసాద్, 3) బాటా శ్రీనివాస రావు, 4) యాలాల వెంకటరావు, 5) బీమవరపు నరేష్, 6) నక్కా చెందు, 7) బుడిమిగూన భాను కుమార్, 8) కంతేటి తేజా మరియు గుంటూరు జిల్లాకు చెందిన 9) షేక్ నాగూర్ బాబు, 10) ఆవుల మానసా, 11) దాసరి జ్యోతి, 12) కోటా షణ్ముక యామినిలు నేరం ఒప్పుకున్నందున, ది.05.10.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,700 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నున్న పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ జి.శ్రీనివాసరావు గారికి వచ్చిన సమాచారం మేరకు నున్న, రంగాబోమ్మ సెంటర్‌లో వినాయక ఉత్సవాల సందర్భంగా పైన పేర్కొన్న నిందితులు చట్ట వ్యతిరేకంగా రికార్డింగ్ డ్యాన్సను చేస్తుండగా ఎస్.ఐ గారు వారి సిబ్బందితో వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

ఈ క్రమంలో నున్న ఎస్.ఐ శ్రీ జి.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి నిందితులైన విజయవాడ, నున్నకు చెందిన 1) దాసరి గోపి, 2) చింతల దుర్గాప్రసాద్, 3) బాటా శ్రీనివాస రావు, 4) యాలాల వెంకటరావు, 5) బీమవరపు నరేష్, 6) నక్కా చెందు, 7) బుడిమిగూన భాను కుమార్, 8) కంతేటి తేజా మరియు గుంటూరు జిల్లాకు చెందిన 9) షేక్ నాగూర్ బాబు, 10) ఆవుల మానసా, 11) దాసరి జ్యోతి, 12) కోటా షణ్ముక యామినిలను ది.13.09.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పై నిందితులు నేరం ఒప్పుకున్నందున 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి.పద్మ గారు, ది.05.10.18న నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,700 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---